www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం 19, ఏప్రిల్ 2026



- పంచాయతీ పాలనపై ప్రశ్నలు
- చెట్ల నరికివేతపై గ్రామస్తుల ఆగ్రహం!
- తీర్మానం లేకుండా హరితహారం చెట్ల తొలగింపు ఆరోపణలు

## కొరవడిన పర్యవేక్షణ అస్తవ్యస్త పాలన

**నిర్మల్, అక్షిత బ్యూరో:** కుబీర్ మండలంలోని గ్రామ పంచాయతీల్లో అధికారుల నిర్లక్ష్యం, కొత్త పాలకవర్గం అనాసక్తి కారణంగా అభివృద్ధి పనులు గాడి తప్పుతున్నాయని మిగతా.. 2లో

# కొనుగోళ్లకు మిల్లర్ల చేయూత

- పటిష్ట మార్గదర్శకాలతో రైతుకు అండగా ఉండాలి
- రైతుల మేలుకు సర్కార్ కృషి
- వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** రబీ ధాన్యం సేకరణ మార్గదర్శకాలను పాటిం చడంలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ కలెక్టర్



కార్యాలయం లోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులు, ధాన్యం సేకరణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, రైతుబంధు, రైతు బీమాతో పాటు, కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని, అందువల్ల ధాన్యం కొనుగోలులో ఎట్టి పరిస్థితులలో రైతుని ఇబ్బంది పెట్టడానికి వీలు లేదని అన్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు, మిల్లర్లు అందరూ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎఫ్ సిఐ నిబంధనల ప్రకారమే ధాన్యం కొనుగోలు నిర్వహించడం జరుగుతున్నదని, అయితే మిగతా.. 2లో

# పకడ్బందీగా సంక్షేమ వారం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ఉన్నత అధికారులతో కలిసి




వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారు లతో 7 రోజుల పాటు ప్రభుత్వం సంక్షేమ విద్యా లయాలు, వసతి గృహాలలో నిర్వహించనున్న సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజులపాటు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో వంటగదులు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ మిగతా.. 2లో



# కొత్త భవనంలో కొలువు దీరేదెన్నడు?

- అద్దె భవనం ఇంకెన్నాళ్ళు!
- రెండేళ్లు గడిచినా ఆరంభం ఎప్పుడు!
- అధికారుల అలసత్వమా....!
- నాయకుల సమన్వయ లోపమా...?
- ఇరుకైన అద్దె భవనం అరకొర వసతులతో చిన్నారుల నానా తంటాలు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ఇంకెంత కాలం. పూర్తయి రెండేళ్లు గడిచింది.కొత్త భవనంలో ఇంకెప్పుడు కొలువు దీరేది. ఇంకెంత కాలం అద్దె భవనంలో.. అరకొర వసతులు, ఇరుకు గదుల్లో ఇక్కట్లు ఎప్పుడు తొలగుతాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అంగన్వాడి కేంద్రాలు ఇంకా అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. అరకొర వసతులతో కూడుకున్న ఆ భవనాల్లో చిన్నారులు ఇబ్బందులతో మగ్గిపోతున్నారు. ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతున్న ఈ నిప్పుల కొలిమిలో చిన్నారులు ఇరుకైన గదుల్లో నానా తంటాలు పడుతున్నారు.జిల్లాలో సుమారు 40 నుండి 42 డిగ్రీల ఉష్ణోగ్రతలలో జనం అల్లాడుతుశీటే ఇక ఆ ఇరుకైన గదుల్లో చిన్నారుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.ఇటువంటి పరిస్థితులను గుర్తించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాలో అద్దె



భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలను గుర్తించి ఆయా ఆయా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణాల్లోనే నూతన భవనాల నిర్మాణాలు చేపట్టాయి. కాగా అక్కడక్కడ ఆ భవనాలు పూర్తి అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యమో లేక ప్రజాప్రతి నిధులు, నాయకులకు మధ్య నెలకొన్న సమన్వయ లోపమే తెలియదు కానీ అట్టి భవనాలను ప్రారంభించుకోలేక పోవడం చిన్నారుల దురదృష్టంగా భావించాల్సి వస్తోంది.సరిగ్గా అదే కోణంలో ఉన్న ఓ అంగ న్వాడీ నూతన భవన నిర్మాణం పూర్తి అయి సుమారు 2 సంవత్సరాలు కావొస్తోంది.కానీ ఆ నూతన భవనం మాత్రం ప్రారంభానికి నోచుకోలేక పోతోంది.

### ఒకే చోట మూడు అంగన్వాడీ కేంద్రాలు

సూర్యాపేట జిల్లాలోని నూతన్ కల్ మండల పరిధిలోని పెద్దనెమల గ్రామం అది.ఆ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 3 అంగన్వాడీ కేంద్రాలు ఒకే దగ్గర కొనసాగుతున్నాయి. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అయిన తెలుగు,ఇంగ్లీషు వర్ణమాలలతో పాటు గణితాన్ని ఆటపాటలతో బోధించాల్సి ఉంది.అదే ఉద్దేశ్యంతో జిల్లాలోని ఆయా గ్రామాల్లో గల ప్రాథమిక పాఠశాల మిగతా.. 2లో

# వేసవి తాపం అప్రమత్తత అవసరం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్షిత బ్యూరో:** వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి మిగతా.. 2లో



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

ఆదివారం 19, ఏప్రిల్ 2026

# కొనుగోళ్లకు మిల్లర్ల చేయూత

**మొదటి పేజీ తరువాయి..**

రైతుకు, మిల్లర్లకు ఎలాంటి సంబంధం ఉండదని, కొనుగోలు కేంద్రానికి రైతుకు మాత్రమే సంబంధం ఉంటుందని, ఈ విషయంలో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకూడదని కోరారు. తాలు, తరుగు వంటి సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల ద్వారా చర్చించి పరిష్కరించుకోవాలని ఆయన మిల్లర్ల కు సూచించారు. ధాన్యం సేకరణ కేవలం సీజన్లో మాత్రమే ఉంటుందని, ఇది అందరి బాధ్యత అని, ధాన్యం కొనుగోలు జరిగినన్ని రోజులు అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. రైస్ మిల్లర్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని చెప్పారు. హరిత విప్లవం తర్వాత పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నందున ప్రతి సంవత్సరం సమ స్యలు పెరుగుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ పంటల వైపు మళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకప్పుడు నల్గొండ జిల్లాలో 4 లక్షలు ఎకరాలలో బత్తాయి పండించగా, అది ఇప్పుడు 40 వేల ఎకరాలకు పడిపోయిందని, తిరిగి బత్తాయి పండించాలని, రైతులు సంఘటితంగా ఉండేందుకు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేయాలని, రైతు ఎప్పుడు ఒంటరివాడిగా ఉండకూడద న్నారు. రైతాంగం కష్టాలలో ఉన్నప్పుడు వారి కష్టాలను దూరం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇందుకు అందరూ కృషి చేయాలన్నారు. ధాన్యం సేకరణలో రైతులు, అధికారులు, మిల్లర్ల మధ్య సమ న్వయం ఉండాలని, అధికారులు వంతుల వారిగా క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మిల్లర్లకు సంబంధించిన బాయిల్డ్ రైస్ సమస్య ,ఇతర సమస్యలన్నింటిని రాష్ట్రస్థాయిలో చర్చించి అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, రైతు కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్ మాట్లాడారు.

సమావేశం ప్రారంభమైన వెంటనే రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఈ యాసంగిలో 5,58,000 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందని, ఇందులో 3,80,000 ఎకరాలలో దొడ్డు ధాన్యం, లక్ష 70 వేల ఎకరాలలో సన్న ధాన్యం సాగు చేశారని, మొత్తం 14



లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 439 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, గత సంవ త్సరంతో పోలిస్తే 136 కేంద్రాలు అధికంగా ప్రతి పాదించామని, ఇప్పటివరకు 330 కేంద్రాలు ప్రారంభించి 50 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు అయిన వెల్లడించారు. మిల్లర్లు సమస్య వల్ల అన్లోడ్ కొంచెం ఆలస్యమైందని, శుక్రవారం చర్చల అనంతరం ఈ సమస్య పరిష్కారం అయిందని, ఇక అన్లోడ్ వేగవంతం అయ్యేందుకు ఆస్కారం ఉన్నట్లు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలన్నీ కల్పించామని ,అవసరమైన లారీలను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. అనంతరం చైర్మన్ కోదండ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎవరు రైతులను ఇబ్బంది పెట్టకూడదు అన్నది తమ ఉద్దేశమని ,అందువల్ల ప్రతి ఒక్కరూ రైతుకు సహకరించి సజావుగా ధాన్యం సేకరణ జరిగేలా చూడాలని కోరారు.

అంతకుముందు చైర్మన్ సమీక్ష నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రాగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు పై చర్చిం చారు. ప్రభుత్వం ధాన్యం సేకరణ విషయంలో జారీచేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తే భవిష్యత్తులో రైతుకు మేలు కలుగుతుందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మిల్లర్లకు సంబంధం లేకుండా చూసుకోవాలని, తరుగు, తేమ పేరిట రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే నిర్ణయం తీసుకోవాలని చైర్మన్ చెప్పారు.

ఈ సందర్భంగా చైర్మన్ భూభారతి పెండింగ్ దరఖాస్తులు, సాదా బైనామాల వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్చి 15 వరకు భూభారతి పెండింగ్ దరఖాస్తులు పరిష్క రించామని మాత్రమే ఉన్నాయని సాదా బై నామ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు .

ఆదర్శ రైతు రామిరెడ్డి ,రైస్ మిల్లర్ల సంఘం మిర్యాలగూడ కార్యదర్శి శ్రీనివాస్, నల్గొండ కార్యదర్శి భద్రాద్రి రాములు, మిల్లర్ల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి శ్రవణ్ కుమార్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పకడ్బందీగా సంక్షేమ వారం

**మొదటి పేజీ తరువాయి..**

నిర్వహించాలని, వసతి గృహాలలో మైనర్ మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఉమ్మడిగా సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, ఫార్మర్ రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 7 రోజులపాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్. సి., ఎస్. టి., బి. సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి నదీమ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొరవడిన పర్యవేక్షణ అస్తవ్యస్త పాలన

**మొదటి పేజీ తరువాయి..**

గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యవేక్షణ లేకుండా సాగుతున్న పనులు గ్రామాల రూపురేఖలను దెబ్బతీస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు.

ప్రత్యేకంగా నర్సరీలు, చెత్త వర్గీకరణ కేంద్రాలు, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాల అభివృద్ధి పనులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ప్రజలు చెబుతున్నారు. జుమ్డా, రాజూరా, వీర్గం గ్రామాల్లో పరిస్థితులు మరింత అధ్వా న్నంగా ఉన్నాయని పేర్కొంటున్నారు. రాజూరా గ్రామ పంచా యతీలో నర్సరీల్లో మొక్కలు లేక ఖాళీ బెడ్లు కనిపించడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్లు నాశనం కావడం, జుమ్డాలో వైకుంఠధామ పనులు అసంపూర్తిగా ఉండటం, సెగ్రిగేషన్ షెడ్లు పనికి రాకుండా ఉండటం, వీర్గంలో గ్రామపంచాయతీలో ఫెన్సింగ్ లేకుండా నర్సరీ అభివృద్ధి జరగకడం వంటి అంశాలు అధికారుల పర్యవేక్షణ లోపాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని గ్రామస్తులు అంటున్నారు. ఇదిలా ఉండగా, గ్రామపంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం వల్లే పరిస్థితి మరింత విషమించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామానికి కొత్త పాలకవర్గం వచ్చినప్పటికీ సరైన ప్రణాళికలు లేకుండా పాలన కొనసాగుతోందని, నిర్ణయాల్లో స్పష్టత లేకపోవడం వల్ల పనులు నిలిచిపోతున్నాయని వారు పేర్కొంటు న్నారు. అత్యంత ఆందోళన కలిగిస్తున్న విషయం హరితహారం పథకం కింద నాటిన చెట్ల నరికివేత. గ్రామపంచాయతీలో అధికారిక తీర్మానం లేకుండానే సెక్రటరీ మరియు సర్పంచ్ కలిసి చెట్లను నరికివేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో కోట్లాది రూపాయలు ఖర్చుచేసి పచ్చదనం కోసం నాటిన చెట్లను ఇలా తొలగించడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీల పనితీరును పర్యవేక్షిం చాల్సిన ఎంపీడీవోలు, ఎంపీవోలు ఈ పరిస్థితిని గమనించక పోవడం ఆశ్చర్యకరమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే జిల్లా అధికారులు గ్రామాలను సమగ్రంగా పరిశీలించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## వేసవి తాపం అప్రమత్తత అవసరం

**మొదటి పేజీ తరువాయి..**

అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యాన్ని సందర్శించి భోజనశాల, అద నపు గదుల నిర్మాణ పనులను పరిశీ లించారు. విద్యార్థుల సంఖ్యను పరిశీ లించి మరింత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబం ధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కొత్త భవనంలో కొలువు దీరేదెన్నడు?

**మొదటి పేజీ తరువాయి..**




ఆవరణల్లోనే అంగన్వాడీ కేంద్రాలను ఒకే చోట నిర్వహించే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని కొనసాగిస్తున్నారు.ఇక్కడ కూడా ఉన్న3 కేంద్రాలను ఒకే ప్రదేశంలో నిర్వహించడం కోసం నూతన భవ నాన్ని నిర్మించారు.ఆ భవన నిర్మాణం పూర్తి అయినప్పటికీ ప్రారంభోత్సవంలో మాత్రం జాప్యం జరగటానికి గల కారణాలు మాత్రం తెలియడం లేదు.కాగా ఈ భవన నిర్మాణానికి ముందు ఈ గ్రామంలో ఒక చోట సరైన మౌలిక వసతులు లేని పాత భవనాన్ని శాఖ అధికారుల సలహాలతో అద్దెకు తీసుకొని అంగన్వాడీ టీచర్లు విధులు నిర్వహిస్తున్నారు. అది పాత భవనం కావ డంతో ఎలుకలు, పంది కొక్కులు,బొద్దింకలు తిర గడం వల్ల చిన్నారులు అనారోగ్య భారిన పడు తున్నారని, అక్కడి పరిస్థితులతో విష సర్పాలతో కూడా వచ్చే ప్రమాదం పొంచి ఉందనేది గ్రామ ప్రజల ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయంపై చిన్నారుల తల్లిదండ్రులు శాఖ ఉన్నతాధికారులు పిర్యాదు చేయడంతో ఆ ఇరుకు అద్దె గదుల్లోనే మూడు అంగన్వాడి కేంద్రాలను ఒకే దగ్గర ఒకే ప్రదేశంలో చేర్చి కేంద్రాన్ని నడిపిస్తున్నట్లు ప్రజలు ఆరో పిస్తున్నారు.




### అన్ని కార్యకలాపాలు ఆ గదిలోనే

ఆ అద్దె భవనంలో ఉన్న ఒకే గదిలో 3 కేంద్రాలకు సంబంధించిన పౌష్టికాహారం, కోడిగుడ్లు, మురుకులు, బాలామృతం, పాల ప్యాకెట్లు, బియ్యం, పప్పు వంటి పౌష్టికాహారాల నిలువలతో పాటు గ్యాస్ సిలిండర్ లు కూడా అక్కడే ఉండడంతో ఏ కేంద్రం సరుకులు ఎటు పోతున్నాయో కూడా తెలియని పరిస్థితిలా ఉంది. గ్యాస్ సిలిండర్ కూడా అక్కడే ఉండ డంతో ఎప్పుడూ ఏమి జరుగుతుం దనే భయాం దోళలో చిన్నారుల తల్లిదండ్రులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్క అక్కడ ఉన్న 3 ఆయాలు,3 అంగన్వాడీ టీచర్లతో పాటు సుమారు 30 మంది చిన్నారులు ఒకే గదిలో ఈ వేడి ఉక్కపోతతో అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చిన్నారులు పూర్వ ప్రాథమిక విద్యను అభ్య సించాలనే ఉద్దేశంతో నిర్మించిన నూతన భవనాన్ని వెంటనే ప్రారంభించి, ఆ మూడు కేంద్రాలను అక్కడికి బదిలీ చేయాలని గ్రామస్తులు ఐసిడిఎస్ ఉన్నతాధి కారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

### అధికారులు స్పందించి తక్షణమే భవనాన్ని ప్రారంభించాలి

**– చింతమల్ల నగేష్, 6వ వార్డు సభ్యులు**

అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ కోసం గత రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన నూతన భవనాన్ని ఐసిడిఎస్ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ప్రారంభించాలి.మా పిల్లలు కూడా ఈ కేంద్రంలోనే చదువుతున్నారు.అరకొర వసతులతో అద్దె భవనంలో మూడు కేంద్రాలను ఒకే చోట ఏర్పాటు చేయడంతో ఇరుకైన ప్రదేశంలో పిల్లలు కూర్చోవడానికి, ఆడుకోవ డానికి, చదువు కోవడానికి స్థలం లేదు. ప్రభుత్వం నిధులు వెచ్చించి భవన నిర్మాణం చేపడితే ప్రారంభిం చడం ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడ లేదు.



# జనాభా గణన 2027కు శ్రీకారం

**- భైంసాలో ఉపాధ్యాయులకు శిక్షణ ప్రారంభం**

**ప్రజా సంక్షేమ పథకాల అమలుకు జనాభా లెక్కలు కీలకం**

**- మున్సిపల్ కమిషనర్ వై.నవీన్**

**నిర్మల్, అక్షిత బ్యూరో:** దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనాభా గణన 2027 కార్యక్రమానికి ముందస్తు ఏర్పాట్లలో భాగంగా భైంసా పట్టణంలోని వాసవి హైస్కూల్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భైంసా మున్సిపల్ కమిషనర్ వై నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో చివరిసారిగా 2011లో జనాభా లెక్కలు నిర్వహించగా, తదుపరి జనాభా గణన 2027లో చేపట్టనున్నట్లు తెలిపారు. జనాభా గణన ద్వారా ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి పౌరుడి వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం ఎంతో అవసరమని, ఇందుకోసం ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇంటింటికి వెళ్లే ఎన్యూమరేటర్లు ప్రజల నుండి సరైన సమాచారం సేకరించేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి అనురాధ, వాసవి హైస్కూల్ ప్రిన్సిపాల్ జై హరి ప్రసాద్, సెన్సెస్ ట్రైనర్ ఎ.గోపాల్, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీకాంత్, మున్సిపల్ ఎస్సై జఢో మురహరి, మేకల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా సయ్యద్ ఆరిఫ్, మామ సలీముద్దీన్ ఖాన్, దస్తగిర్ అహ్మద్, నినాజ్ తో సహా పలువురు ఉపాధ్యాయులు హాజరై శిక్షణ పొందారు.

# క్రమశిక్షణతో కూడిన విద్య అలవర్చుకోవాలి

**- షాద్ నగర్ సీఐ సీతారాం**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని షాద్ నగర్ ఇన్స్పెక్టర్ సీతారాం అన్నారు. పట్టణంలోని ఠాగూర్ హై స్కూల్ ఆడిటోరియంలో శనివారం సీబీఎస్ఈ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఎంఈఓ మనోహర్‌తో పాటు పట్టణ సీఐ సీతారాం, ఎస్సై సుశీల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఠాగూర్ హై స్కూల్ విద్యార్థులు సీబీఎస్ఈ ఫలితాల్లో 22 మంది విద్యార్థులు 90% పైగా మార్కులు






సాధించడంపై వారు అభినందించారు. కష్టపడి చదివిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అదిరోహిస్తారని ఆ దిశగా వారి ప్రయత్నం నిరంతరం కొనసాగాలని వారు సూచించారు. నేటి విద్యార్థులు రేపటి భావిభారత పౌరులని, ప్రతి ఒక్కరూ సమాజానికి తాము ఏం ఇస్తున్నామని ఆలోచించి ముందుకు సాగాలి అన్నారు. ఠాగూర్ హైస్కూల్లో విద్యార్థి సీబీఎస్సీ ఫలితాల్లో లో 98 శాతం మార్కులు సాధించడం షాద్నగర్ కే గర్వకారణం అని ఠాగూర్ హై స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీ కేశవరం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఠాగూర్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వంశి కేశవరం, ప్రిన్సిపల్ అంజలి, ఉపాధ్యాయులు నరేష్, సంతోష్, కుమార్, మాధవి లత, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణను అవమానించే వ్యాఖ్యలు చేసిన తేజస్వి సూర్య క్షమాపణ చెప్పాలి: ఆత్రం సుగుణక్క

**మహిళా బిల్లు అమలులో కేంద్రం అలసత్వం**

**- మోదీపై సుగుణక్క ఘాటు విమర్శలు**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ తల్లి మనోభావాలను దెబ్బ తీసేలా, అమరుల త్యాగాలను అవమానించేలా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తేజస్వి సూర్య వ్యాఖ్యలకు నిరసనగా ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటంతో ఉన్న ఫ్లెక్సీని దగ్ధం చేశారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుగుణక్క మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవహేళన చేస్తూ మాట్లాడితే సహించబోమని, ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతమైతే తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆమె హెచ్చరించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి సూర్య వ్యాఖ్యానిస్తుండగా, బీజేపీకి చెందిన తెలంగాణ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనం వహించడం దురదృష్టకరమని విమర్శించారు. ధనబలం, అధికార బలంతో లోక్‌సభకు చేరిన కొందరు బీజేపీ ఎంపీలకు కనీస అవగాహన లేదని, అలాంటి వారికి వారి పార్టీ అయినా బాధ్యత నేర్పాలని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్–పాక్ విభజనతో పోల్చడం అత్యంత దుర్మార్గమైన వ్యాఖ్యగా అభివర్ణించారు. ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తేజస్వి సూర్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ విభజనపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయని, అదే భావజాల ప్రభావమే ఇప్పుడు తేజస్వి సూర్య మాటల్లో ప్రతిబింబిస్తోందని విమర్శించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు పౌరుషముంటే ఈ వ్యాఖ్యలను బహిరంగంగా ఖండించాలని ఆమె సవాల్ విసిరారు.

**మహిళ బిల్లుపై మాట్లాడిన సుగుణక్క**

అలాగే మహిళా బిల్లుపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సుగుణక్క విమర్శించారు. దేశ సంపదను ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్న విషయం ప్రధాని మోదీకి బాగా తెలుసని, ఆయనకు తల్లి, భార్య ఉన్న వారిని



చూసుకునే సంస్కారం కూడా లేదని విమర్శిస్తూ, అలాంటి నాయకత్వానికి మహిళల సాధికారత అంటే ఏమిటో తెలియదని మండిపడ్డారు. మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించే విషయంలో కేంద్రం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, డి లిమిటేషన్ తో సంబంధం లేకుండా మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మహిళల హక్కుల కోసం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, డిసిసి కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏకు ఓటమి తప్పలేదు

**షాద్ నగర్ ఎమ్మెల్యే,**

**రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, అక్షిత ప్రతినిధి:** ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపై నడవడంతో ఎన్ డి ఏ కు ఓటమి తప్పలేదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రతిపక్షాల విజయమని ఆయన అభివర్ణించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కళా రాస్తూ కుట్రపూరితంగా మహిళా బిల్లును అడ్డుపెట్టుకొని డిలిమిటేషన్ బిల్లును ప్రవేశపెట్టిన ప్రయత్నించి చేతులు కాల్చుకుందని ఎద్దేవా చేశారు. దుర్మార్గమైన చర్యను ప్రజాశక్తులు అడ్డుకున్నాయని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతిపక్షాలన్నీ శక్తులు ఏకమైతే ఎలా ఉంటుందో ఎన్ డి ఏ రుచి చూసిందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలనే చిత్తశుద్ధి బీజేపీ ప్రభుత్వానికి లేదని అన్నారు. ఫలితంగానే పార్లమెంట్‌లో మహిళా బిల్లు వీగిపోయిందన్నారు. మహిళా రిజర్వేషన్‌లో ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయాలని తమ పార్టీ డిమాండ్ చేసిందని చెప్పారు. సంపన్నులే కాకుండా సామాన్య మహిళలు రాజకీయాల్లోకి రావాలనేదే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమన్నారు. కానీ, తమ డిమాండ్లను పట్టించుకోకుండా కేంద్రం మొండిగా వ్యవహరించిందని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ఈ బిల్లులు తెరపైకి తెచ్చిందన్నారు. పార్లమెంటులో నిన్నటి పరిణామాలు బీజేపీ కపటనీతిని బట్ట బయలుచేశాయన్నారు.



ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. కాగా, లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య రాజ్యాంగ విజయమని తెలిపారు. చట్టవిరుద్ధంగా డీ లిమిటేషన్ బిల్లును తేవడానికి బీజేపీ చేసిన కుట్రలను కాంగ్రెస్ అడ్డుకుందన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు పెంచుకొని రాజకీయ లబ్ధి పొందడానికి వేసిన ఎత్తుగడ దెబ్బతిన్నదని, బీజేపీ ప్రభుత్వ నియంత పోకడలకు అడ్డుకట్ట పడిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసిన తర్వాత చట్ట సవరణ చేయాలనే కాంగ్రెస్ డిమాండ్ నెగ్గిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ పి రఘునాయక్, కొత్తూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఏరోళ్ల అశోక్, మాజీ ఉపసర్పంచ్ సీతారాం, కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ముబారక్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మనసంస్కృతికి చిహ్నాలు మన కవులు

## ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా బమ్మెర పోతనకు ఘన నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్య శిఖరం, సహజ కవి బమ్మెర పోతనను స్మరించుకుంటూ జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు.



నగరంలోని పోతన ఆడిటోరియంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, తొలుత బమ్మెర పోతన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన సంస్కృతికి మూలస్తంభాలైన కవులను గౌరవించుకోవడం మన బాధ్యత అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన వారసత్వ సంపదను భావి తరాలకు అందించడంలో ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు కీలకమని అన్నారు . మన సంస్కృతి, సంప్రదాయాలు చారిత్రక కట్టడాలే మన నిజమైన ఆస్తి. వీటిని కాపాడుకోవడంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకం అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మన గొప్ప వారసత్వంపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున పోతన వంటి మహనీయుడిని స్మరించుకోవడం మనందరికీ గర్వకారణమని కలెక్టర్



తెలిపారు.

ఈ వేడుకల్లో వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు అలరించిన విద్యార్థుల పద్య పఠనంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోతన రచించిన భాగవత పద్యాలను విద్యార్థులు మధురంగా ఆలపించి సభికులను ముగ్ధులను చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు , శ్రీధర్ రావు కో కన్వీనర్ తో పాటు పలువురు విద్యావేత్తలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సాహిత్య అభిమానులు జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లాలో ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారశీ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాటశాల, కళాశాలలో ఆసిఫాబాద్ మండలంకు చెందిన ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవరేడ్డితో కలిసి కలెక్టర్ హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనాభ గణన -2027 లో భాగంగా మెదటి విడత ఇళ్ళ గణన కార్యక్రమము వచ్చే నెల 11 నుండి జిల్లాలో ప్రారంభమవుతుందని ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లు ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలని అన్నారు. ఇళ్ళ గణన సమయంలో ఇంటి యజమానికి 32 ప్రశ్నలకు సమాధానాలు



తీసుకోవలసి ఉంటుందని పూర్తిగా డిజిటల్ పద్ధతిలో ఇళ్ళ గణన ఉంటుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ళ గణన కార్యక్రమము చేపట్టాలన్నారు. శిక్షకులు చెప్పే ప్రతి అంశమును శ్రద్ధగా విని నోట్ చేసుకోవాలన్నారు. ఏదైనా అంశము అర్థం కాకపోతే శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇళ్ళ గణన కొరకు 994 మంది ఎన్యుమరేటర్లు 174 మంది సూపర్ వైజర్లు, విధులు నిర్వహిస్తున్నారని వీరే కాకుండా చార్జ్ అధికారులు, అడిషనల్ చార్జ్ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు, విధులు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో 1689 హౌస్ లిస్టింగ్ బ్లాక్ గా గుర్తించడం జరిగిందన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ళ గణన ప్రక్రియను చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమములో తహసిల్దార్ రియాజ్ అలీ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో పతకాలు

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** విద్యార్థులకు ప్రాథమిక దశ ఉండే గణిత శాస్త్రం పట్ల అవగాహన కల్పించాలని మరియు అందులో పట్టు సాధించేదందుకు ప్రోత్సాహాన్ని అందించాలని తద్వారా వారికి ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు గణిత శాస్త్రం చాలా ముఖ్యమైనదని మరియు అన్ని పోటీ పరీక్షలలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందని వారు చెప్పారు. గణిత శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని పాఠశాలలో నిపుణులైన ఉపాధ్యాయులు శిక్షణ ఇప్పిస్తున్నామని మరియు వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీ పరీక్షలకు సైతం ఎంపిక చేస్తున్నామని వారు చెప్పారు. పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి శిక్షణ ఇస్తూ ఉత్తమ స్థానాలలో స్థిరపడేటట్టు ప్రోత్సాహం అందిస్తున్నామని వారు చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో యూనిఫైడ్ కౌన్సిల్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్లో




పాఠశాలకు చెందినటువంటి జతిన్ సిద్ధార్థ, 4వతరగతి, డి.సిన్దశ్రీ,6వ తరగతి, క్రిషిక్ ప్రీన్స్, 7వ తరగతి, నడిపెల్లి సహార్ష్, 9వ తరగతి శివ స్మరణ్ రెడ్డి, 9వ తరగతి ప్రశంసా పత్రాలను మరియు పతకాలు సాధించినట్లు వారు హర్షం వ్యక్తం చేశారు విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులకు పుష్పగుచాలతో అందజేసి భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## 8 ఏళ్ల అమ్మాయికి యశోదా హాస్పిటల్‌లో

# వినికిడి ఇంప్లాంట్ విజయవంతం

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలోని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మల్కపేట వైద్యులు యుటిఎఫ్ భవనంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ శిబిర మాట్లాడుతూ, పిల్లలలో వినికిడి లోపాల చికిత్సలో అత్యాధునిక సాంకేతిక నిపుణుల బృందంతో ముందస్తు సేవలు అందిస్తున్నామని తెలిపారు.

ఈ చికిత్సలు పిల్లల భవిష్యత్తును మెరుగుపరచడంలో కీలకమైనవని, కల్వకుర్తికి చెందిన 8 సంవత్సరాల అమ్మాయికి ఫిబ్రవరి 13, 2026న రైట్ బోన్ కండక్షన్ హియరింగ్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సను సాధారణ మత్తులో విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. పోస్ట్ ఆపరేటివ్ దశ సజావుగా సాగిన అమ్మాయి ఆరోగ్యం గణనీయంగా మెరుగైంది. ఆమెను స్థిరావస్థకు చేరుకున్న తర్వాత డిశ్చార్జ్ చేసి, తగిన సూచనలు ఇచ్చామని తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొని వైద్యులను అభినందించారు. యశోదా హాస్పిటల్ ఈ రకమైన అధునాతన చికిత్సల ద్వారా గ్రామీణ ప్రాంతాల పిల్లలకు మార్గదర్శకంగా నిలుస్తోందని అందరూ ఆనందంగా తెలిపారు.

## ఇంటర్లో అత్యధిక మార్కులు పొందిన

# పద్మశాలి ఆణిముత్యాలు

**గద్వాల, అక్షిత న్యూస్:**

ప్రైవేటు కళాశాలకు దీటుగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల కళాశాలల విద్యార్థులు ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో జిల్లాస్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణం. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని చేనేత వస్త్రాలు తయారు చేయడమే కాక వారి పిల్లలను ఉత్తములుగా తీర్చిదిద్దడానికి గురుకుల కళాశాలలో వదిలి వారి అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న చేనేత కార్మిక తల్లిదండ్రులకు కృతజ్ఞతలు. గద్వాల పట్టణానికి చెందిన.జద్రం



దీక్షిత తండ్రి నాగరాజు 992 బైపిసి బాలానగర్ గురుకుల జూనియర్ కళాశాల, ఏటి చరణ్ తండ్రి రమేష్ 990 యాదాద్రి భువనగిరి, సర్వేల్ గురుకుల జూనియర్ కళాశాల, సాక శివ శశాంక్ తండ్రి వెంకటేష్ 979 ఎంపీసీ యాదాద్రి భువనగిరి సర్వేల్ గురుకుల జూనియర్ కళాశాల . పులిపాటి స్ఫూర్తి తండ్రి పులిపాటి రాఘవేందర్ 979 వీూజ బాలనగర్ గురుకుల కళాశాల, బొడుగుల అనుష్ తండ్రి జగదీష్ 973 మార్కులు సాధించి తల్లిదండ్రులకే కాక కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చారు. వీరే కాక ఇంకా చాలామంది పద్మశాలి ముద్దుబిడ్డలు ఇంటర్మీడియట్ తో పాటు ఉన్నత చదువులు చదివి గద్వాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పద్మశాలి కుల బాంధవులు కోరుతున్నారు.

## వన్నెల్ కే గ్రామంలో కల్యాణ లక్ష్మి చెక్కులు, ఎల్ఓసీ పంపిణీ

**ఆర్మూర్, అక్షిత న్యూస్:** నందిపేట్ మండలం వన్నెల్ (కే )గ్రామంలో ఈరోజు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కులు మరియు ఎల్ఓసీ లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అబ్బి గంగారాం కు రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేశారు. అలాగే కల్యాణ లక్ష్మి పథకం కింద తేలు హన్మాండ్లు, పొట్టపల్లి గంగసాగర్ లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెల్ కే గ్రామ బీజేపీ అధ్యక్షులు రాయికంటి భరత్ రెడ్డి, బద్దం నడిపి నాగన్న, బద్దం నారాయణ, వాకిడి జీవన్, గొల్ల దేగాం చిన్నయ్య, సలిగంటి సాయిలు తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే సహకారంతో బ్రిడ్జి పనులు ప్రారంభం

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు, రైతుల ఇబ్బందిని దృష్టిలో పెట్టకొని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన సాకర్ కోళ్ల బ్రిడ్జి(ఎల్లికల్ రోడ్ బ్రిడ్జి) పనులను శనివారం కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్ లు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,, ఏఈ, మాజీ కౌన్సిలర్ రవీందర్,నాయకులు పడకంటి వెంకటేష్ దున్న సురేష్,తదితరులు ఉన్నారు.

# సెన్సస్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### సెన్సస్ ఎన్నికలతో సమానమైన ప్రాముఖ్యత గలది.

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల, అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో గణనకు సంబంధించి సూప ర్వైజర్లు, ఎన్నుమరేటర్లకు నిర్వహి స్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెన్సస్ విధులు నిర్వహించే వారందరూ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. సెన్సస్‌లో సేకరించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు వెళ్లకుం డా చూడాలని ఆదేశించారు. ఇండ్ల గణనకు సంబంధించి తప్పులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇండ్ల గణన పూర్తయితే వచ్చే ఏడాది జనాభా



గణన చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఎన్యూ మరేటర్ తనకు కేటాయించిన బ్లాక్‌పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, మ్యాప్ తయారీకి ప్రాధాన్యత ఇవ్వాలని సూచిం చారు. సరైన మ్యాప్ ఉంటే సగం పని పూర్తయినట్లేనని తెలిపారు. ఇళ్ల లెక్కింపు (హౌస్ లిస్టింగ్) అత్యంత జాగ్రత్తగా చేయాలని, ఒక్క తప్పు కూడా ఉండకూడ దన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియను ఎక్కువగా ప్రోత్సహిం చాలని, ఈ విషయాన్ని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆశ, అంగన్వాడి కార్యకర్తలకుతెలియజేయాలన్నారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు జరిగే ఇండ్ల గణన ప్రక్రియను విజ యవంతం చేయాలన్నారు.సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్ల పనిని చార్జ్ అధికారులు సమీక్షిస్తూ, మార్గనిర్దేశం చేయాలని, ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్క రించాలన్నారు. సెన్సస్ హ్యాండ్ బుక్ మరియు గైడ్‌లైన్స్ ప్రకారం పనులు నిర్వహించాలని ఆదేశిం చారు. గణనకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే శిక్షకులను అడిగి ఇప్పుడే పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సమయపాలనతో, పారదర్శకంగా, నిబద్ధతతో పనిచేస్తే సెన్సస్ విజయవంతంగా పూర్తి చేయవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో మల్దకల్ మండల తహసిల్దార్ ఝాన్సీ, ఎంపీడీవో ఆంజనేయులు, ఎంఈఓ సురేష్, శిక్షకులునరేష్, రామాంజనే యులు, తదితరులు పాల్గొన్నారు.

# భూదానోద్యమం సామాజిక న్యాయం,సమానత్వ సాధనకు దోహదపడింది

### భూదాన ఉద్యమ వజ్రోత్సవ వేడుకలు


### పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి /అక్షిత బ్యూరో:** భూదానోద్యమం సామాజిక న్యాయం సమానత్వ సాధనకు దోహద పడిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఏప్రిల్ 18, 1951న ఆచార్య వినోబా భావే ప్రారంభించిన భూదాన ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పోచంపల్లి పట్టణంలో వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ సర్వోదయ మండలి,వెదిరె రాంచంద్రా రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య



అతిథులుగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భూదాన ఉద్యమానికి శ్రీకారం చుట్టిన తొలి భూదాత స్వర్గీయ వెదిరె రాంచంద్రా రెడ్డి కాంస్య విగ్రహాన్ని పోచంపల్లి చౌరస్తాలో ఆవిష్కరిం చారు. 100 ఎకరాల భూమిని దానం చేసి సమాజంలో సేవా భావానికి, సమానత్వానికి నాంది పలికిన మహనీయుడిగా ఆయనను నాయకులు స్మరించారు. శివరాంపల్లి నుండి ఈ నెల 16న ప్రారంభమైన సర్వోదయ పాదయాత్ర నేడు పోచంపల్లి చేరుకోవడంతో పాదయాత్రికులను ఎమ్మెల్యే అభినందించారు. భూదాన ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో విస్తరింపజేయడంలో ఈ పాదయాత్ర కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

అలాగే వినోబా సేవా ఆశ్రమం వ్యవస్థాపకులు రమేష్ భయ్యా



ఉత్తరప్రదేశ్ నుండి పాదయాత్రగా పాల్గొనడం విశేషంగా నిలిచింది. వినోబా భావే మందిరంలో నిర్వహించిన యజ్ఞం కార్యక్రమంలో ముందుగా పాల్గొన్నారు. యజ్ఞం అనంతరం ఏర్పాటు చేసిన సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూదాన ఉద్యమం సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం సాధనకు దోహదపడిందని తెలిపారు. పేదల అభ్యున్నతికి ఈ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. భూమి ఉన్నంత వరకు భూదాన్ పోచంపల్లి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, భూదాన ఉద్యమంలో తొలి దశలో భూమి పొందిన భూదాన గ్రహీతలను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాలువాలతో సన్మానించి, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల, గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, వెదిరె రామచంద్రా రెడ్డి గారి కుటుంబ సభ్యులు, సంఘమిత్ర సంస్థ సభ్యులు, తెలంగాణ సర్వోదయ మండలి సభ్యులు, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వెల్జాల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామం లో మక్కలు, వరి, వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ద్వారా కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన



మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుంది, కావున రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని కోరారు రైతులు దళారులను మాటలను నమ్మి మోసపోకుడదు చెప్పారు.ఎవరైనా రైతులు సన్నవర్ పండించినవారు ఉంటే పడకల్ కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో మాజీ చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ కున రవికుమార్ మాజీ ఎం.పి.టి.సి లు ఎం అంబాజీ, బి సుధాకర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు, అజీజ్, పిఎసిఎస్ గోదాం ఇన్చార్జ్ ఏన్. విజేందర్ రెడ్డి వార్డు సభ్యులు వి శేఖర్, డి శ్రీశైలం, జి శ్రీరాములు, నాయకులు ఏ నరేందర్ గౌడ్,ఎస్ విజయ్ కుమార్, ఎండి యూసుఫ్, వి.వెంకటేష్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ ,ఏ పెంటయ్య గౌడ్, వి రాజు, టి ప్రకాష్ గౌడ్,ఆర్ భాస్కర్, పులిజాల విష్ణు, దుబ్బ నరేష్, కే యాదగిరి, దుబ్బ గణేష్ సి రమేష్, కే శ్రీకాంత్, రైతులు, సి.నరసింహారెడ్డి, సి.అంజిరెడ్డి, బి.బాలస్వామి, ఎం రామ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళల పట్ల ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుంది

### భాజపా జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్

**వలిగొండ/ అక్షిత న్యూస్:** మహిళా బిల్లు వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళల పట్ల ద్వంద్వ విధానాలను అవలంబిస్తుందని, అందుకు నిదర్శనమే నిన్న జరిగిన బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన తీరు అర్థం అర్థమవుతుందని వారు ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, జిల్లాలో, మండలంలో, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీలను అడ్డుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు గౌరవించే కనీస మర్యాద కూడా లేదని వారు మాట్లాడుతూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, అశోక్ రెడ్డి, తానేష, రాస వెంకట్ నరసింహ, రామ నర్సు, నాగయ్య, ఆనంద్, పద్మా రెడ్డి, మండల మహిళా నాయకులు అండాలు, అనిత, మండల పదాధికారులు నాగరాజు, అమరేందర్, రంజిత్ రెడ్డి,లింగస్వామి, దయాకర్, వార్డ్



మెంబర్ అరుణ్, మండల నాయకులు మహేష్, మత్స్యగిరి, జంగయ్య, వెంకటేశం, రవి, శేఖర్, రాజేశ్వర చారి, లింగస్వామి, సురేష్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఒక్క ప్రాణం కూడా పోకూడదు...
# గోల్డెన్ అవర్‌ను కాపాడితేనే జీవితం

**- ఎస్పీ శ్రీనివాసరావు పిలుపు**

**గద్వాల, అక్షిత న్యూస్:** ఒక నిమిషం అప్రమత్తత... ఒక ప్రాణాన్ని కాపాడగలదు. ఒక నిర్లక్ష్యం... ఒక కుటుంబాన్ని నాశనం చేయగలదు. ప్రాణాలను కాపాడటం కేవలం పోలీసుల పని కాదు... ప్రతి పౌరుడి బాధ్యత.

జోగులాంబ గద్వాల్ జిల్లాలో రోడ్డు భద్రతపై అరుదైన చైతన్య తరంగం ఉద్భృతమైంది. గద్వాల మండల కేంద్రంలోని వజ్రా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన “అరైవ్ అలైవ్” కార్యక్రమం కేవలం అవగాహన సమావేశం కాదు... ప్రాణాలను కాపాడే ప్రజా ఉద్యమంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న “99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు గారు వేదికపై నుంచి ఇచ్చిన సందేశం సభను కదిలించింది – “నా గ్రామంలో యాక్సిడెంట్ వల్ల ఒక్క ప్రాణం కూడా పోకూడదు... ఇది ప్రతి సర్పంచ్ తీర్మానంగా మారాలి” అని గట్టిగా పిలుపునిచ్చారు.

ఆయన మాటల్లో స్పష్టత, ఆవేదన, బాధ్యత స్పష్టంగా ప్రతిబింబించాయి. గ్రామాల్లో హెల్మెట్ వినియోగాన్ని కచ్చితంగా అమలు చేయాలని, చిన్న వయస్సులో ట్రాక్టర్లు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. “చిన్న నిర్లక్ష్యం పెద్ద విషాదానికి కారణమవుతుంది” అని హెచ్చరించారు. “గోల్డెన్ అవర్” ప్రాముఖ్యతను వివరిస్తూ – ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు బాధితుడిని ఆసుపత్రికి చేర్చితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి ఎటువంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేసి ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీమ్” గురించి వివరిస్తూ – ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి చేర్చిన వారికి 25,000 ప్రోత్సాహకం, బాధితుడి చికిత్సకు 1.5 లక్షల వరకు ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అత్యంత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది –

ఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా వేదికపై సీపీఆర్ ప్రదర్శించడం. ఒక ఉన్నతాధికారి స్వయంగా ప్రాణరక్షణ విధానాన్ని చూపించడం పాల్గొన్న వారిని ఆశ్చర్యానికి గురిచేయడంతో పాటు స్ఫూర్తినిచ్చింది.

వైద్య నిపుణులు రాజు, షఫీ, అభినేష్ ల బృందం ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను ప్రాక్టికల్‌గా వివరించారు. శ్వాస మార్గాలను సరిచేయడం, రక్తస్రావాన్ని అదుపులో పెట్టడం, వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడం, సీపీఆర్ విధానం వంటి అంశాలను స్పష్టంగా తెలియజేశారు. సభలో పాల్గొన్న సర్పంచులు, యువత ఈ శిక్షణను ఆసక్తిగా స్వీకరించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ వై. మొగులయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరు శ్రీను మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి అవగాహన పెంపొందితేనే నిజమైన మార్పు వస్తుందని సూచించారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ, “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి ప్రజల్లో ప్రాణ భద్రతపై స్థిరమైన అవగాహన కల్పించడమే లక్ష్యమని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై పోలీస్ స్టేషన్‌కు ఎవరూ రావద్దని స్పష్టం చేశారు.

గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిఎస్పీ వై. మొగులయ్య, సిఐ టంగుటూరు శ్రీను, గ్రామ సర్పంచులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు
# ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని**
**పోలీస్ అధికారులకు ఆదేశాలు**

**మక్తల్, అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరో వార్డు మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు.శనివారం రోజున మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని చందాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎస్పీ స్వయంగా సందర్శించి,ఎన్నికల సరళి మరియు పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారులతో మాట్లాడిన ఎస్పీ,పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా,ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగాలని సూచించారు.గతంలో ఆరో వార్డు ఎన్నికల అభ్యర్థి మరణం కారణంగా ఈ వార్డుకు తిరిగి ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో,ప్రతి దశలో





అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వృద్ధులు,మహిళలు మరియు దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించాలని తెలిపారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లా పోలీసు శాఖ హై అలర్ట్‌లో కొనసాగాలని,శాంతి -భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు అధికారి,సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజలు కూడా సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి తోడ్పడాలని కోరారు.మక్తల్ సీఐ రామ్ లాల్,ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తదితరులు,పోలీసు సిబ్బంది ఈ పరిశీలనలో పాల్గొన్నారు.



# రూల్స్ పాటించి
# గమ్యస్థానాలకు చేరుకోండి

**ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు**

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ అదనపు డీసీపీ తెలిపారు. కాజీపేట ట్రాఫిక్ పోలీసుల వినూత్న అవగాహన కార్యక్రమం రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన ధ్యేయంగా తీసుకుని నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు వినూత్న అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. తరహాలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా సుబేదారి అదాలత్ సెంటర్లో హెల్మెట్ ధరించని వాహనదారులకు అవగాహన కల్పించేందుకు యమధర్మరాజు, చిత్రగుప్తుడి వేషధారణలో ఉన్న కానిస్టేబుళ్లు రహదారులపై ప్రచారం నిర్వహిస్తూ వాహనదారుల దృష్టిని ఆకర్షించి, హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని స్పష్టంగా తెలియజేసింది. ట్రాఫిక్ నియమాలను పాటించకపోతే ఎదురయ్యే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, “రోడ్డు ప్రమాదాలు అనేవి క్షణాల్లో ప్రాణాలను కోల్పోయే ప్రమాదకర సంఘటనలు. వాటిని నివారించాలంటే ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించడం తమ ప్రాణ రక్షణకు అత్యంత కీలకం. అలాగే కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించడం అల వాటు చేసుకోవాలి. ట్రాఫిక్ నియమాలు మన భద్రత కోసం రూపొం దించబడ్డాయి కాబట్టి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయ కూడదు” అని తెలిపారు. అదేవిధంగా, “ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం మా లక్ష్యం. ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కృషి చేస్తున్నాము. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవ హరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే ఈ లక్ష్యం సాధ్యమవుతుంది” అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకన్నతో పాటు ఇతర ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కుటుంబానికి అండగా
# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీకి, సుభాష్ నగర్ చెందిన ఆర్యవైశ్య కారుపాకుల వరుణ్ తేజ్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఆర్య వైశ్య సంఘం నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక



సహాయం 5000/- అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాచోటి శ్రీశైలం,ఆర్య వైశ్య సంఘం కల్వకుర్తి మండలం అధ్యక్షులు గంధం ప్రసాద్, ఆర్య వైశ్య సంఘం జిల్లా నాయకుడు దాచపల్లి శ్రీనివాసులు, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం దారమోని గణేష్ బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ సాదిక్,కనుక సత్యనారాయణ,షకీల్, ఆర్య వైశ్య సంఘం నాయకులు తిరుపతయ్య, శ్రీనివాస్ గుప్తా,పోల నరేష్,ఆకారం శివ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### రూ.1100 లక్షలకు పైగా నిధులతో డ్రైనేజ్, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు ప్రారంభం..

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బల్దియా మేయర్ గుండు సుధారాణి , కలెక్టర్, కమిషనర్ చాహత్ బాజ్ పాయతో కలిసి శంకుస్థాపన చేశారు. మొదటగా 29వ డివిజన్ పోతన నగర్ ప్రాంతంలో యు.ఐ.డి.ఎఫ్ & స్టాంప్ డ్యూటీ నిధులు రూ.825 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న



స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా బల్దియా జనరల్ ఫండ్ ద్వారా రూ.187 లక్షల వ్యయంతో కుంటి భద్రయ్య గుడి సమీపంలో డా. బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, అలాగే 11వ డివిజన్ పోతన రోడ్డులో రూ.99.50 లక్షలతో మరో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి పనులు పూర్తి అయ్యేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, భద్రకాళి ఆలయ ధర్మకర్త ఓరుగంటి పూర్ణ, మాజీ కౌన్సిలర్ బుద్ద జగన్, డివిజన్ అధ్యక్షులు సంగీత్, సి.ఎం.హెచ్.ఓ డా. రాజారెడ్డి, సి.హెచ్.ఓ రమేష్, ఎం.హెచ్.ఓ డా. రాజేష్, హెచ్.ఓ లక్ష్మారెడ్డి, ఈఈ రవికుమార్, డీఈ శ్రీకాంత్, మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో సరికొత్త విప్లవం కృత్రిమ మేధా

### -జగిత్యాలలో జిమాకాన్ 2026..

**జగిత్యాల అక్షితబ్యూరో:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం, ఏప్రిల్ 19న నిర్వహించనున్న "జిమాకాన్-2026" సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహక బృందం ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరు హేమంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి , ట్రెజరర్ డాక్టర్ కోటగిరి సుధీర్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ధర్మపురి రోడ్డులోని సుమంగళి గార్డెన్స్‌లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగే ఈ కార్యక్రమ ప్రారంభోత్సవ వేడుకకు తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. గౌరవ అతిథులుగా ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తదితర ప్రముఖులు హాజరై ప్రసంగించనున్నారు ఈ సదస్సులో జగిత్యాల జిల్లాతో పాటు కోరుట్ల, మెట్‌పల్లి, మంచిర్యాల, కరీంనగర్ మరియు చుట్టు పక్కల ప్రాంతాల నుండి సుమారు 500 మందికి పైగా ప్రముఖ వైద్యులు పాల్గొననున్నారు.

ఈ సదస్సులో ప్రస్తుత కాలంలో వైద్య రంగంలో కృత్రిమ మేధ పోషిస్తున్న పాత్ర పై ప్రధానంగా చర్చించనున్నారు.

AI in Health Care అనే ఇతివృత్తంతో జరిగే ఈ చర్చల ద్వారా రోగులకు మరింత వేగంగా మరియు ఖచ్చితత్వంతో కూడిన చికిత్స అందించే అంశాలపై నిపుణులు అవగాహన కల్పిస్తారు, వైద్య రంగంలో ఎ ఐ సాంకేతికతను ఎలా వినియోగించుకోవాలి, రోగ నిర్ధారణలో అధునాతన పద్ధతులపై ఈ సదస్సులో చర్చించనున్నారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ఉపాధి హామీ కూలికి నష్టపరిహారం ఐదు లక్షలు ఇవ్వాలి

### కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** కొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులు లో ఉపాధి హామీ కార్మికురాలు గుండె శాంతమ్మ పనులు చేస్తుండగా మట్టి కూలి పడడంతో ఆమెకు బలమైన గాయం తగిలి కాలు విరిగింది ప్రభుత్వము వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. మండలంలో చర్లపల్లి, వడ్డేవాట తాండ, పాలెం, మీరాశి పల్లి, నాటవెల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి పనులలో మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నాలుగు నెలల పాటుగా పెండింగ్ డబ్బులు చెల్లించకపోవడంతో పాటు గత సంవత్సరము కూలి డబ్బులు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. వారానికి ఒకసారి కూలి డబ్బులు ఇవ్వాలని నెలల తరబడి కూలి డబ్బులను ఇవ్వకపోవడంతో కూలీలు ప స్తువులు ఉంటున్నారని వెంటనే పెండింగ్ డబ్బులను ప్రభుత్వ అధికారులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనికి వర్క్ మెట్లను నియమించాలని కంటి ఫోటోలు రద్దు చేయాలని కోరారు. పని ప్రదేశంలో టెంట్లు సౌకర్యం ఏర్పాటు చేయాలని తట్టాబుట్టాలు పంపిణీ చేయాలని అలాగే ప్రతికూలికి పని ప్రదేశంలో రోజు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎండలు తీవ్రత కావడంతో కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఏప్రిల్ మే నెలలో కనీస వేతనము 400 నుండి 800 వరకు కూలీ పెంచాలని వేసవి అలవెన్స్ కింద అదనపు వేతనం ఇవ్వాలని కోరారు. ప్రతి మాస్టర్ కాఫీకి ఒకరిని వర్క్ మీట్ గా నియమించి వారికి నెలకు 6000 రూపాయలు గౌరవ వేతనము ఇవ్వాలని రెండు పూటల ఫోటో క్యాప్చర్ తీసే విధానం రద్దు చేయాలని చెరువుల దగ్గర కుంటల దగ్గర అడవి ప్రాంతంలో పనులు జరుగుతుండడంతో నెట్ వర్క్

రాకపోవడం ద్వారా కూలీలు పనులు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కార్మికులు ప్రతి ఉదయం 6



గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తీవ్రంగా ఎండలు కావడంతో ఉపాధి కూలీలు అలసిపోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఎండాకాలంలో అన్ని మౌలిక సదుపాయాలు మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా చర్లపల్లి గ్రామ కార్మికులు లక్ష్మీ, ఉషన్న, కాజాబి, నబీ, చెన్నమ్మ, కృష్ణమ్మ, రాములమ్మ, కూలీలు పనుల కోసం దూరం నుంచి వచ్చి ఫోటో క్యాప్సర్ రాకపోవడం ద్వారా తిరిగి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోజు పని కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## పాలెంలో ఉపాధి హామీ కూలి మృతి

### మట్టిదిబ్బలు మీద కూలి తీవ్ర గాయాలు

### ఇందిరమ్మ ఇండ్లకు మట్టిని తరలించే క్రమంలో ఈ దుర్ఘటన

### హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి

### ఉపాధి హామీ కూలి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయాలు



**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** కూటికోసం కూలి పనులకు వెళ్తే ఆ పనులే యమపాషంగా మారి ఆ వ్యక్తిని అనంతలోకాలకు తీసుకెళ్ళింది. వనపర్తి జిల్లాలో ఉపాధి హామీ పనుల్లో విషాదం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం గ్రామ శివారు కర్ణమోనికుంట చెరువు వద్ద ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. గుండె శాంతమ్మ ఉపాధి పనికి క్రమంగా వెళ్ళేది. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా బెస్మెంట్ నింపడానికి మట్టి కోసం ఉపాధి హామీ కూలీలతో మట్టిని తీయించారు. మట్టి దిబ్బల్లో కింద భాగం రంధ్రం చేసి ట్రాక్టర్ ను



లోపలికి చొచ్చి పై నుండి మట్టి దిబ్బలను కూల్చారు. ఈ క్రమంలో పని చేస్తున్న శాంతమ్మపై మట్టి దిబ్బలు ఒక్కసారిగా కుప్పకులాయి. దింతో ఆమెకు ఎడమ కాలుకు బలమైన గాయంతో పాటు శరీర భాగాల్లో లోపలి గాయాలు బలంగా తగిలాయి. వెంటనే స్థానికులు మహబూబ్ నగర్ ప్రైవేట్ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఘటనలో ఉపాధి కూలీ శాంతమ్మ మృతిచెందగా, మరో కూలీ గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ప్రమాద ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అమెరికా సామ్రాజ్యవాదంతో మానవ మనుగడకు ముప్పు

### యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో ర్యాలీ

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** అమెరికా సామ్రాజ్యవాదంతో ప్రపంచ మానవ మనుగడకే ముప్పని శాంతికాముకులు ఐక్యంగా ప్రతిఘటించి పోరాడాలని ఐప్సో, పార్టీలు, ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. వనపర్తి లో శనివారం అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపిఎస్ఓ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ నుంచి రాజీవ్ చౌక్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. యుద్ధం వద్దు- శాంతి ముద్దు, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి అంటూ నేతలు ప్రజలు విద్యార్థులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో బిఆరెస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ తో పాటు సామాజిక కార్యకర్త గంధం నాగరాజు, బిఆరెస్ పట్టణ




కార్యదర్శి గంధం పరంజ్యోతి సంపూర్ణ మద్దతు తెలిపారు. జిల్లా ఐప్సో ప్రధాన సమన్వయ కార్యదర్శి యత్తం శివ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఎత్తం శివ, రమేష్, జలజ్వాల రాధాకృష్ణ,వనగంటి నాగేశ్వర్, భరత్, సీఎన్ శెట్టి పలుస శంకర్ గౌడ్,గంధం

నాగరాజు, గణేష్, ఖాదర్ బాషా తదితరులు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో పొరుగు దేశాలను ఆక్రమించి, దేశ నాయకత్వాన్ని అంతం చేసి భూగర్భ సంపదను నిక్షేపాలను స్వాధీనం చేసుకుంటుందన్నారు. వెనుజుల అధ్యక్షుడు మధురో దంపతుల అక్రమ నిర్బంధం, ఇరాన్ అయతుల్లా ఖుమేని హతం ఇందులో భాగమేనన్నారు. అమెరికాతో సాంగత్యం ఉన్న అన్ని దేశాలు అమెరికా ఇజ్రాయిల్- ఇరాన్ యుద్ధం వల్ల నాశనమయ్యాయి అన్నారు. వేలాదిమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని లక్షలాదిమంది క్షతగాత్రులు అయ్యారన్నారు. చాలా దేశాలతో పాటు భారతదేశంలో విపరీతంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేతకానితనం కూడా దీనికి కారణం అన్నారు. యుద్ధాలను ఆపితేనే మానవ మనుగడ అభివృద్ధి సాధ్యమని ఆ దిశగా ప్రపంచ దేశాలు సంఘటితమై అమెరికా ఆట కట్టించాలన్నారు. రక్త పిపాసి అమెరికా సామ్రాజ్యవాదాన్ని పొదుముట్టించేందుకు శాంతికాముక దేశాలన్నీ ఏకం కావాలని కోరారు. అందుకు భారతదేశం ముందు వరుసలో నిలవాలన్నారు. నేతలు కళావతమ్మ, గట్టు యాదవ్,గోపాలకృష్ణ, జయమ్మ, లింగన్న, మధు,ఖాదర్పాష, వెంకటమ్మ, పరంజ్యోతి, వంశీ, అరవిందు, శిరీష, అరుణ జ్యోతి కాలేజ్ డి.ఎం.ఎల్.టి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన ఐనాపూర్ గ్రామ యువకుడు కర్రోళ్ల బిక్షపతి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



సిద్ధిపేట జిల్లా, కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన కర్రోళ్ల బిక్షపతి డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా గ్రామస్తులు యూతు సభ్యులు ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్బంగా డాక్టరేట్ కర్రోళ్ల బిక్షపతి మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ పి. కమలాకర్ ఆధ్వర్యంలో"స్టడీస్ ఆన్ ఫితోకెమికల్ ప్రొఫిలింగ్,ఏంటిమైక్రోబియల్ , అన్షక్సిదంటే అండ్ వండ్ హీలింగ్ ఏఫికసీ అఫ్ అకాలై?ఫా మలబారికా ఇన్ విత్రో అండ్ ఇన్ వివో అప్రోచ్" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు.వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ తనను చదివించిన తల్లితండ్రులు కర్రోళ్ల యాదయ్య,కనకమ్మ కష్టసాధన, కుటుంబ సభ్యుల త్యాగం తన విజయానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో అసిస్టెంట్ ప్రొఫెసర్గా సేవ చేయడం తన లక్ష్యమని తెలిపారు.బిక్షపతి తన విద్యను జడ్పీహెచ్ఎస్ ఐనాపూర్లో పదవ తరగతి వరకు, మహర్షి జూనియర్ కళాశాల చేర్యాలలో ఇంటర్మీడియట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్ధిపేటలో డిగ్రీ, సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో పీజీ, సేయింట్ పీటర్స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్,కాకతీయయూనివర్సిటీ హన్మకొండ నుండి బి.ఎడ్ పూర్తి చేశారు. తెలుగు మీడియం నుండి వచ్చిన తనకి పీజీ చదువులో డా.ఇంద్రసేనారెడ్డి, డా. జానకిరామయ్య మార్గదర్శకత్వంలో యూనివర్సిటీ ర్యాంక్ సాధించడం విశేషం. పీజీ తర్వాత కుటుంబ పరిస్థితుల కారణంగా ఒకవైపు ప్రైవేట్ కళాశాలలో జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్గా పని చేస్తూనే కుటుంబానికి తోడుగా నిలిచి, మరోవైపు పట్టుదలతో పీహెచ్ డి పూర్తి చేయడం ఆయన సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రస్తుతం మైనారిటీ గురుకుల కళాశాల, నర్సాపూర్లో బోటనీ జూనియర్ లెక్చరర్గా విధులు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా కర్రోళ్ల బిక్షపతి,తన ప్రయాణంలో తోడ్పడినప్రొఫెసర్స్, ఉపాధ్యాయులు, యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయకులు,గ్రామయువత, కుటుంబ సభ్యులు,మిత్రబృందం మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన విజయాన్ని గుర్తించి సన్మానం చేసిన కొమురవెల్లి ఎస్ఐ తోట మహేష్ కుమార్,ఐనాపూర్ గ్రామ సర్పంచ్ ఎరుపుల కళ్యాణి కృష్ణ, ఉపసర్పంచ్ మల్లంశ్రీనివాస్,వార్డు సభ్యులు మరియు కొమురవెల్లి కానిస్టేబుల్ మెరుగు సతీష్, సాంస్కృతిక సారధి కవి గాయకులుపిన్నింటిరత్నం, అంబేద్కర్ సంఘాల నాయకులు, యూత్ సభ్యులు, పెయింటర్ అసోసియేషన్, అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు.

# అక్షయ తృతీయలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలి

**చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ వై.లక్ష్మణరావు**

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:**

అక్షయ తృతీయలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వై లక్ష్మణరావు అన్నారు. లింగాల




మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో యాక్సెస్ టు జస్టిస్, కోనేరు ఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అక్షయ తృతీయ లో ఎక్కువగా వివాహాలు జరుగుతాయని అందులో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరము కలిసికట్టుగా ఉండి జరగకుండా చూసుకోవాలని మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీకి వారు పిలుపునిచ్చారు . గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బాలల హక్కుల పరిరక్షణ కమిటీ విజయవంతంగా పనిచేసినప్పుడు బాల్య వివాహాలు రహిత గ్రామంగా తీర్చి దిద్దిన వారము అవుతావని వారన్నారు. అన్ని



శాఖల అధికారులు సమద్వయంతో పనిచేసి గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత తమపై ఉండదన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఓ రాముడు. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్. ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. సఖి సెంటర్ అరుణ. హెల్త్ సూపర్వైజర్. మరియు కోనేరు సంస్థ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు. జాకీర్ హుస్సేన్. సురాపూర్ గ్రామ సర్పంచ్ శేఖర్ . జిలుగుపల్లి గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్. జి పి ఓ లు. పంచాయతీ కార్యదర్శులు. అంగన్వాడీ కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తగా ప్రయాణం చేసి క్షేమంగా ఇంటికి చేరండి

**- ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ**

**హనుమకొండ:** రోడ్డు నిబంధనలు పాటించడం వ్యక్తిగత బాధ్యతని వాహనదా రుడు భావించాలని ట్రాఫిక్ ఏసిపి తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "అరైవ్-ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు వినూత్న అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తున్న వాహనదారులను గుర్తించి, వారికి ప్రోత్సాహం అందించే విధంగా ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ సీతారెడ్డి "ఆరైవ్ ఆలైవ్ ఛాంపియన్-2026" స్టిక్కర్లను వారి వాహనాలపై అంటించి వాహనదారులకు పూలు అందించి అభినందించారు.వాహనదారులకు హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ పరిమితులను పాటించాల్సిన తీరుపై ట్రాఫిక్ పోలీసులు అవగహనా కల్పిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వారిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఇతరులకు స్ఫూర్తి కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా ఏసీపీ తెలిపారు.

అనంతరం ఏసీపీ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవడమే



కాకుండా, ఇతరుల ప్రాణాలను కూడా రక్షించగలరని. 'ఆరైవ్-ఆలైవ్' కార్యక్రమం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాటు పెంపొందించడం మా లక్ష్యమని. నిబంధనలు పాటించే వాహన దారులను 'ఆరైవ్ ఆలైవ్ ఛాంపియన్స్'గా గుర్తించి సత్కరించడం ద్వారా సమాజంలో మంచి సందేశాన్ని వ్యాప్తి చేస్తున్నామని . ప్రతి వాహనదారుడు ఛాంపియన్గా మారాలని కోరుకుంటున్నాము."

ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో హన్మకొండ ట్రాఫిక్ ఎస్. ఐ ఫసి, ఏ. ఎస్. ఐ శ్రీనివాస్ ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళితరత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

భారత రాజ్యాంగం నిర్మాణ కర్త, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్



ధనుష్కు దళితరత్న అవార్డు దక్కింది. ఈ సందర్భంగా శనివారం కొత్తకోటలో కాంగ్రెస్ నాయకులు శాలువాతో జర్నలిస్ట్ ధనుష్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రావాలని సామాజిక సేవల్లో ఇంకా చురుకుగా పాల్గొనాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ శ్రీనివాసులు, కౌన్సిలర్లు బోయోజ్, సుభాష్, బీమా చంద్రకాంత్, డబ్బా సలీం, కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సాయిలు యాదవ్, మూలమళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి, ఉమమహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరిరవీందర్**

**కొమురవెల్లి, అక్షిత న్యూస్:**

ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 21వ తేదీన ఎంపీడీవో ఆఫీసు ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి.ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలి రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తడూరి రవీందర్ డిమాండ్ చేశారు కార్మికులకు గత మూడు నెలల నుండి డబ్బులు రాక ఉపాధి హామీ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తాడూరు రవీందర్



అన్నారు. శనివారంమండలంలోని గురువన్నపేట గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో ఉపాధి హామీ కార్మికులతో వారి సమస్యలు అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వి బి జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ఉపాధి హామీ కార్మికులకు రోజుకు 600 రూపాయలు వేతనాలు ఇవ్వాలని సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని రోజుకు రెండు సార్లు ఫోటో క్యాప్సర్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ తీరును 125 రోజులు కొత్త చట్టం ద్వారా పని కల్పిస్తామని చెప్పేటటువంటి ప్రభుత్వం ఆ విధంగా బడ్జెట్లో బడ్జెట్ కేటాయించలేదు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ఏ మాత్రం సరిపోదు కూలీలకు గడ్డపార పట్టి తవ్వేవారికి అదనంగా ఐదు రూపాయలు ఇచ్చేవారని వాటిని కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని, గడ్డపార సాన పెట్టియ్యడానికి డబ్బులు ఇచ్చేవారు వాటిని కూడా ఇవ్వడం లేదు కార్మికులను ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఆయన అన్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో కార్మికులను ఏకం చేసి ఆందోళన పోరాటలు నిర్వహిస్తామని ఆయనఅన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు తేలుఇస్తారి, పాకనాటిబాలు, ఉపాధి హామీ కార్మికులుసుధాకర్,సంగమేశ్వర్,గాజా రాములు, గిల్లే యాదవ్వ, పుల్లమైన రజిత, జిల్లా బుచ్చవ్వ, భాగ్యవ్వ, లక్ష్మి, యాదమ్మ, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.